క్లుప్తంగా

గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందజేత



బిచ్కుంద(జుక్కల్): రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన శగుఫ్తాన సహెర్(ఎస్‌జీటీ) గోల్డ్ మెడల్ పురస్కారం అందుకున్నారు. శగుఫ్తాన ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ టాపర్‌గా నిలిచింది. దీంతో యూనివర్సిటీ 26వ స్నాతకోత్సవ సభలో గోల్డ్ మెడల్ అవార్డు, సర్టిఫికెట్ అందించారు. ఆమె జుక్కల్ మండలం పెద్దగుల్లాలో ఉర్దూ మీడియం ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



దోమకొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ గండ్ర మధుసూదన్‌రావు అన్నారు. శుక్రవారం పార్టీ మండల కార్యకర్తల సమావేశం స్థానిక పెరుక సంఘంలో నిర్వహించి మాట్లాడారు. సర్పంచ్ పదవితో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లో ఉందని, పార్టీ నుంచి పోటీచేసే వారు కచ్చితంగా ప్రజల్లో ఉంటూ గెలుపు కోసం కష్టపడాలన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, ముత్యంపేట సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, బీబీపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వీయరక్షణ కోసం ఆయుధం కలిగి ఉండాలి



కామారెడ్డి అర్బన్: విజయదశమి సందర్భంగా పట్టణంలో ర్యాలీ, స్థానిక ఆర్యనగర్‌లోని ఆర్యసమాజ్‌లో ఓం పతాకావిష్కరణ, ఆయుధ, జమ్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆయుధ విన్యాసాలు ప్రదర్శించారు. ధర్మం, దేశం, స్వీయరక్షణ కోసం ప్రతిపౌరుడు ఆయుధం కలిగి ఉండాలనేదే ఆయుధ పూజ సందేశమని ఆచార్యులు సత్యమిత్ర ఆర్య అన్నారు. ఆర్యసమాజ్ అధ్యక్షుడు కంకణాల కిషన్, కార్యదర్శి అరుణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఊరడమ్మ ఆలయంలో పూజలు



ఎల్లారెడ్డి: పట్టణంలోని ఊరడమ్మ ఆలయంలో దసరా సందర్భంగా గురువారం పూజలు నిర్వహించారు. అనంతరం ఊరడమ్మ ఆలయం వద్ద జెండాను ఎగరవేశారు. గ్రామస్తులు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామపెద్దలు ఆంజనేయులు, పాపయ్య, ప్రశాంత్‌గౌడ్, సత్తయ్య తదితరులున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



దోమకొండ: మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా స్థానిక చాముండేశ్వరి ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అభ్యుదయ పాఠశాలకు చెందిన విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. తిలకించడానికి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురిని కమిటీ తరఫున సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సిద్దారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు పల్లకీసేవ



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సిరిసిల్లా రోడ్‌లోని రేణుకామాత ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పల్లకీ సేవ చేశారు. ఒడి బియ్యం, చీరలు, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గౌడ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



బాన్సువాడలో చక్రస్నానం చేసేందుకు అమ్మవారి విగ్రహాన్ని తీసుకెళ్తున్న భక్తులు



మహమ్మద్‌నగర్‌లో దుర్గామాత నిమజ్జన ర్యాలీలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు



మద్నూర్: శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న చిన్నారులు, మహిళలు



మద్నూర్‌లో దుర్గమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు



నస్రుల్లాబాద్‌లో ..



మద్నూర్‌లో ఊరేగింపులో మహిళలు



బిచ్కుందలో ..



తిర్మలాపూర్‌లో ..



శెట్పల్లిసంగారెడ్డిలో ..



తిమ్మోజీవాడిలో ..

భక్తి శ్రద్ధలతో దసరా వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో గురువారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామాల్లో శమీ చెట్టుకు పూజలు నిర్వహించి ఒకరికి ఒకరు బంగారాన్ని అందించి అలయ్‌బలయ్ చేసుకున్నారు. దుర్గామాత విగ్రహాల శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. అంతకుముందు దుర్గామాత లడ్డూల వేలం పాట నిర్వహించారు. అన్నదానాలు చేసి, ప్రసాదాలు పంపిణీ చేశారు. వేడుకల్లో భాగంగా ఆయుధాలకు, వాహనాలకు పూజలు జరిపించారు. రాత్రి వేళ రావణ ప్రతిమ దహనం కార్యక్రమం నిర్వహించారు.



గుడిమెట్‌లో దుర్గామాత విగ్రహ శోభాయాత్ర

శమీ చెట్టుకు పూజలు



ఎల్లారెడ్డిలో దసరా ఉత్సవాలలో భాగంగా శమీకి వెళ్తున్న గ్రామస్తులు

తాండూర్‌లో శమీ చెట్టు ఆకులను తెంపుకుంటున్న గ్రామస్తులు

జిల్లా కేంద్రంలోని ఓంకారేశ్వర ఆలయంలో శమీ చెట్టుకు పూజ చేస్తున్న భక్తులు



బోర్లం క్యాంపులో శమీ చెట్టుకు పూజ చేస్తున్న గ్రామస్తులు

దోమకొండలో శమీ చెట్టు వద్ద పూజల్లో పాల్గొన్న యువకులు

తాడ్వాయి శివారులో శమీ చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

దుర్గామాత లడ్డూల వేలం



వెల్గనూర్‌లో దుర్గామాత లడ్డూను దక్కించుకున్న అచ్చంపేట సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి



లింగంపేట: వేలంలో దుర్గామాత లడ్డూ దక్కించుకున్న క్రాంతికుమార్



తాడ్వాయి: మాతా సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో గ్రాము బంగారం గెలుపొందిన సాయవ్వ

వాహన పూజ



పోచారంలో వాహన పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

జిల్లా పోలీసు కార్యాలయంలో.. ఎస్పీ రాజేశ్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్యారెడ్డి



దేవునిపల్లిలో..

లింగంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు



బీబీపేట జీపీ వద్ద వాహనానికి పూజలు చేస్తున్న ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్

పోచారం దస్తగిరి దర్గాలో చాదర్ సమర్పిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



ఎల్లారెడ్డి: దీపోత్సవంలో భాగంగా దీపాలను వెలిగిస్తున్న భక్తులు

తిర్మన్‌పల్లిలో దుర్గామాత మండపం వద్ద మహిళా భక్తులు

రావణ దహనం



ఇస్రోజీవాడిలో రావణ దహనం



రాజంపేటలో రావణ ప్రతిమ వద్ద హిందూదళ్ సభ్యులు



మద్నూర్‌లో రావణ దహన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజలు



లింగారెడ్డిపేటలో రావణ దహనానికి ఏర్పాటు చేసిన ప్రతిమ

దహనమవుతున్న ప్రతిమ

శుభాకాంక్షలు



ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజుకు శుభాకాంక్షలు తెల్పుతున్న బోర్లం కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీకాంత్



మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేత జూకంటి ప్రభాకర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధేతో జెడ్పీ మాజీ చైర్మన్ రాజు

ఇంటింటా వెలుగులు నింపాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

బిచ్కుంద(జుక్కల్): చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగ నిర్వహించుకుంటామని, సంవత్సరం పాటు అందరి ఇళ్లలో వెలుగు నింపాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆకాంక్షించారు. గురువారం దసరా సందర్భంగా బిచ్కుందలో మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన రావణాసురిడి దిష్టిబొమ్మను ఎమ్మెల్యే, బండాయప్ప మఠం పీఠాధిపతి సోమాయప్ప స్వామితో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విజయ దశమి విజయాలతో రాష్ట్రం అభివృద్ధి సాధించాలని అన్నారు. నాయకులు గంగాధర్, తుకారాం, బొగడమీది సాయిలు, అశోక్, అసద్‌అలీ, సంతోష్ అప్ప తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుంద రావణాసురుడి ప్రతిమకు నిప్పంటిస్తున్న ఎమ్మెల్యే

జమ్మికి విశేష ప్రాధాన్యత



కామారెడ్డి అర్బన్: విజయదశమి సందర్భంగా గురువారం కామారెడ్డి పంచముఖి హనుమాన్ వేంకటేశ్వర ఆలయంలో జమ్మి చెట్టుకు వేదపండితులు ముత్యంపేట కేదారనాథశర్మ విశేష పూజలు చేశారు. విజయదశమి ఉత్సవంలో బంగారంగా భావించే జమ్మికి విశేష ప్రాధాన్యత ఉందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్‌రావు, ఈవో శ్రీధర్‌రావు, ధర్మకర్తలు భీంరావు, బొట్టు శ్రీనివాస్, గంగామణి, గజవాడ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

భిక్కనూరు: మండల రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంట లింగారెడ్డి(తిప్పాపూర్), గౌరవ అధ్యక్షుడిగా నాగన్నగారి నరేందర్‌రెడ్డి(ర్యాగట్లపల్లి), ఉపాధ్యక్షులుగా పెంజెర్ల సతీష్‌రెడ్డి(పెద్దమల్లారెడ్డి), మోకాళ్ల రాంరెడ్డి(మల్లుపల్లి), ప్రధాన కార్యదర్శిగా మద్ది కృష్ణారెడ్డి(రామేశ్వర్‌పల్లి), కోశాధికారిగా బారేముల బాపురెడ్డి(కంచర్ల) సహాయ కార్యదర్శిగా ముచ్చర్ల శ్రీనివాస్‌రెడ్డి(భిక్కనూరు), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కందాడి రమేష్‌రెడ్డి(గుర్జకుంట)లు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం పదవీ కాలం మూడేళ్లు. అధ్యక్షుడు కుంట లింగారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డిల ఐక్యతకు కృషి చేయడంతో పాటు సంఘం కృషికి తోడ్పాటును అందిస్తానన్నారు.



భిక్కనూరు రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు

అక్కంపల్లిలో తాగునీటి ఎద్దడి



అక్కంపల్లి జీపీ కార్యాలయాన్ని ఖాళీ బిందెలతో ముట్టడించిన గ్రామస్తులు

వ్యవసాయబోరు వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పండుగ వేళ అక్కంపల్లిలో తాగునీటి ఎద్దడి నెలకొంది. రెండురోజులుగా గ్రామంలో తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్రఇబ్బందులు పడ్డారు. గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతుందని గ్రామస్తులు స్థానికంగా ఉన్న సింగిల్ ఫేజ్ మోటార్ల ద్వారా వచ్చే నీటిని తాగుతున్నారు. కాగా గురువారం, శుక్రవారం గ్రామంలో సింగిల్ ఫేజ్ మోటార్లకు కరెంట్ సరఫరా ఏర్పాటు చేయకపోవడం వల్ల నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో శుక్రవారం గ్రామస్తులు ఖాళీ బిందెలతో జీపీ కార్యాలయం ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. తమకు సక్రమంగా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్‌సీఈఆర్‌టీ ప్రయాస్‌కు ఎంపిక



కామారెడ్డి రూరల్: జాతీయస్థాయిలో ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ప్రయాస్(ప్రమోషన్ ఆఫ్ రీసెర్చ్ ఆటిట్యూడ్ ఇన్ యంగ్ అండ్ ఆస్పైరింగ్ స్టూడెంట్స్)కు చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయుడు, గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్ మార్గదర్శకత్వంలో 9వ తరగతి విద్యార్థినులు నిహారిక, భవ్యశ్రీ రూపొందించిన ప్రాజెక్టు తొలిదశ స్క్రీనింగ్‌లో ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్‌ను ఆన్‌లైన్‌లో శుక్రవారం ప్రయాస్ ప్రతినిధులకు వివరించినట్లు పాఠశాల హెచ్‌ఎం సాయిరెడ్డి తెలిపారు. ఫైనల్ రౌండ్స్‌కి ఎంపికైన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల ప్రోత్సాహక నిధి అందజేస్తుందని వెల్లడించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార దృక్పథం పెంపొందించడం, అలాగే శాస్త్రీయ వైఖరులు, విలువలు అలవర్చడం లక్ష్యంగా ప్రయాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.